489 మంది అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లాలో పోలీస్ కానిస్టేబుల్ ఎస్సై అభ్యర్థుల సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతున్నది. శనివారం అభ్యర్థుల సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ప్రక్రియను జిల్లా ఎస్పీ కే నరసింహ పరిశీలించారు. జిల్లా నుంచి ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాల కొరకు వ్రాత పరీక్షా అర్హత పొందిన అభ్యర్థులకు ఒరిజినల్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో 4 వ రోజు ప్రారంభం కాగా జిల్లా ఎస్పీ అభ్యర్థుల ధ్రువ పత్రాల పరిశీలన ప్రక్రియను పర్యవేక్షించారు. జిల్లా పరిధిలో మొత్తం 550 మంది అభ్యర్థులకు గాను 489 మంది అభ్యర్థులు హాజరైనట్లు అందులో 489 మంది అభ్యర్థులకు ధ్రువపత్రాలను పరిశీలించామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, ఏ.ఓ రుక్మిణి బాయి, సాయుధ దళ డిఎస్పీ శ్రీనివాసులు, సుపెరిండెంట్ యెహెూవా దాస్, ఐటీ సెల్ సిబ్బంది, పరిపాలన విభాగం సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
ఆదివారం18 జూన్ 2023

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలోని రాఘవపూర్ గ్రామంలో గుళ్ళ శ్యామలమ్మ (48)సం, అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని యువసేన సభ్యులు బిఆర్ఎస్ పార్టీ యువ నేత చించోడ్ అభిమన్యు రెడ్డి గారికి తెలిపిన వెంటనే వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించి అంత్యక్రియల ఖర్చులకు 5000/- రూపాయలను యువసేన సభ్యుల ద్వారాఅందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్, వార్డ్ మెంబర్ జనార్ధన్, డోప్ప కేశవులు, జాంగిర్, చిరంజీవి,కృష్ణయ్య, లచ్చిరాం, రవి, హరి చందర్, రమేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు

దశాబ్ది ఉత్సవాల్లో మీడియాపై వివక్ష..?

- ఉద్యమాల్లో పనిచేసిన జర్నలిస్టులకు ఆదరణ కరువు
- రాష్ట్ర ఏర్పాటు మొదలుకొని నేటిదాక అందని పథకాలు
- బీటలు పారుతున్న నాలుగోస్తంభం
- అందని సంక్షేమపథకాలు
- జర్నలిస్టులను గౌరవించాలి : టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు వాకిట అశోక్





ప్రపంచ చరిత్రలో మైలురాయిగా నిలిచిన తెలంగాణ సాయుధ పోరాటం తర్వాత అత్యంత ప్రజా చైతన్యం కలిగించిన ఉద్యమం ప్రత్యేక తెలంగాణ. రాష్ట్ర సాధనకోసం పోరాటాలు చేసినవే. చీమ చిటుక్కు మన్న పతాక శీర్షికలో సమాచారాన్ని అందజేసి ఉద్యమాన్ని రక్తికట్టేలా చేసింది జర్నలిస్టులేనన్నది నిజం. ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ఉద్యమంలో మొదటి స్థానంలో నిలిచారన్నది ఎవరు కాదనలేరు. ఉద్యమాన్ని ఉగ్రూతలూగించేలా చేసిన జర్నలిస్టులపై నేటి ప్రభుత్వం అడుగడుగున వివక్ష చూపుతోంది. రాష్ట్రం ఏర్పడి 10 యెండ్లు అవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో మీడియాకు చోటు లేకపోవడం చూస్తుంటే విడ్డురంగా ఉంది.

నవతెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి.

ప్రభుత్వం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడం ఎవరికీ ఏలాంటి అభ్యంతరం లేదు.అయితే రాష్ట్ర సాధనకోసం పనిచేసిన అనేక మంది ఉద్యమకారులతోపాటు మీడియా కూడా ప్రధాన పాత్ర పోషించింది. సకల జనులసమ్మె, వంటావార్పు, మానవ హారం, వివిధ రంగాలకు చెందిన సిబ్బంది, విద్యార్థులు చేసిన ఎన్నో ధర్నాలు, రాస్తారోకోలు, ఆందోళనలు, బతు కమ్మలు, బోనాలు, అర్ధనగ్న ప్రదర్శనలు చేశారు. కేంద్ర



ప్రభుత్వ దిష్టిబొమ్మల దగ్ధాలు, వినతులకు సంబంధించిన వార్తలు తెలంగాణ, ఆంధ్రా తేడా లేకండా అన్నిపత్రికల్లో ప్రముఖంగా ప్రచురితమైయ్యాయి. ముఖ్యంగా ఇప్పుడున్న సీనియర్ జర్నలిస్టులు యాజమాన్యాల ఒత్తిడిని తట్టుకొని వార్తలు సేకరించారు. అప్పట్లో కొంతమంది రిపోర్టర్లను సైతం తొలగించారు. అయినప్పటికీ వార్తా రచనలు ఆపలేదు. అనేక సందర్భాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రశంసలజల్లు కురిపించిన విషయం విదితమే.

అభివృద్ధిలో వీరికి భాగస్వామ్యమేది..?

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తొంది. కులవృత్తులు, సామాజిక వర్గాలు, రైతులు, ఉద్యోగులకు సైతం ఆర్థికసాయం చేస్తోంది. రాష్ట్ర ఏర్పాటులో ప్రధాన పాత్ర పోషించిన జర్నలిస్టులకు మాత్రం మొండిచేయి చూపింది. రెండు పడకల గదులు, జర్నలిస్టుల బంధు తదితర అనేక పథకాలు అమలు చేయాల్సింది. ఇవన్నీ ఏవి అమలు చేయకపోగా కనీసం గౌరవ మర్యాదలు సైతం ఇవ్వడం లేదు.దశాబ్ది ఉత్సవాల్లో వీరికి, మిగతా రంగాల మాదిరిగా శాలువా కప్పి సన్మానం చేస్తే ఎంతో సంతోష పడతారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి దశాబ్ది ఉత్సవాల్లో మీడియాను గౌరవించేలా చర్యలు తీసుకోవాలని జర్నలిస్టు సంఘాలు కోరుతున్నారు.

మీడియాను గౌరవించడం ఉన్నతమైన లక్షణం..

మిషన్ భగీరథ, పంచాయతీరాజ్, మిషన్ కాకతీయ, హరితహారం ఇలా అనేక రంగాలల్లో పనిచేస్తున్న వారిని దశాబ్ది ఉత్సవాల్లో సన్మానించారు.తెలంగాణ రాష్ట్ర ఉద్యమాల్లో సైతం పనిచేసిన కనీస వేతనాలు లేకుండా ప్రజాసంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేస్తూ.. నాలుగో స్తంభంగా పేరున్న మీడియాను గుర్తించకపోవడం భాధకరం. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మిగతా రంగాల మాదిరిగానే గౌరవించాలి.

- వాకిట అశోక్ కుమార్, టీడబ్లుజేఎఫ్ జిల్లా అధ్యక్షులు మహబూబ్‌నగర్.

వైద్య ఉద్యోగుల సంక్షేమానికి పోరుకు సిద్ధం కండి.

- సత్యనారాయణ రెడ్డి తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు



నవతెలంగాణ- మహబూబ్ నగర్

ప్రభుత్వ వైద్యరంగంలో పనిచేస్తున్న వైద్య ఉద్యోగులైన రెగ్యులర్,కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ సంక్షేమానికి ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ప్రాంగణంలో ఎంప్లాయిస్ యూనియన్ జెండాను యూనియన్ నేత కిషోర్ ఆవిష్కరించారు.అనంతరం కేకు కట్ చేసి స్వీట్లు పంచుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ:-వైద్య రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల హక్కుల సాధనకై మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ దశాబ్దాల పాటు రాజీ లేని పోరాటాలు నిర్వహిస్తు అనేక జీవోలను చట్టాలను సాధించి పెట్టిందని గుర్తు చేశారు. అత్యవసర సేవ విభాగమైన వైద్యరంగంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వ్యవస్థ కొనసాగడం అత్యంత బాధాకరమన్నారు. దీని ఫలితంగా ప్రభుత్వ సంకల్పానికి అనేక ఆటంకాలు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందిని తక్షణమే క్రమబద్ధీకరణ చేయాలని, వైద్య రంగా రెగ్యులర్ ఎంప్లాయిస్ కు ప్రమోషన్స్ అమలు చేయాలన్నారు. ఖాళీగా ఉన్న వైద్య ఉద్యోగాల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, నేతలు భాస్కర్, కోటేశ్వర్ రెడ్డి, అరుణ్, వరప్రసాద్ రెడ్డి, కిషోర్,బాసిల్, అశోక్,అనిత, వెంకటమ్మ,స్వరూప, తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ వారి జిల్లా అధ్యక్షులు నాయకులు బుచ్చన్న చిన్నయ్య, దేవనంద్,జే. నరసింహ, రంగన్న, బాల వెంకటయ్య, రాఘవేందర్, లక్ష్మమ్మ, వసంత, శిరీష,కవిత, నాగలక్ష్మి ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

నేడు జల్సే ఫైజానే కాజ్మియా ధార్మికసభ

- హాజరుకానున్న ప్రముఖ మత పెద్ద హజ్రత్ సయ్యద్ ఆలే ముస్తఫా ఖాద్రి
- సమావేశంలో వివరాలు వెల్లడించిన జహంగీర్ పాష ఖాద్రీ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

నాగర్ కర్నూల్ జిల్లా తాడూర్ మండల కేంద్రంలోని జామీయ మజీద్ ఆవరణలో (ఆదివారం) రాత్రి 8.30 గంటలకు ఫైజానే కాజ్మీయ ధార్మిక సభ నిర్వహిస్తున్నట్లు బజ్మే అంజుమనే ఖాద్రియ కాజ్మియా ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జహంగీర్ పాషా ఖాద్రీ తెలిపారు. జిల్లా కేంద్రం ఖాన్ ఖాయే కాజ్మియా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో జహంగీర్ పాషా ఖాద్రీ మాట్లాడారు. మహ్మద్ ఖదీర్ కాజ్మియా ఆధ్వర్యంలో జరిగే ఈ ధార్మిక సభలో ముఖ్యవక్తగా హైదరాబాద్ కు చెందిన ప్రముఖ ధార్మికవేత్త షహెజాదే గౌసే ఆజం హజ్రత్ అల్లమా సయ్యద్ ఆలే ముస్తఫా ఖాద్రీ అల్ మరూఫ్ అలీ పాప హాజరై సందేశం ఇస్తారని తెలిపారు. అదే విధంగా పలువురు మతపెద్దలు (ఖుల్మా) పాల్గొని ధార్మిక సందేశాలు ఇస్తారని తెలిపారు. పలువురు నాతే షరీఫ్ లు ఆలపిస్తారని తెలిపారు. ధార్మిక సభలో పాల్గొనేవారికి భోజన వసతి కల్పించడం జరిగిందన్నారు. ఫైజానే కాజ్మియా పేరిట భారీ ధార్మిక సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ధార్మికసభకు ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వేలాదిగా ముస్లిం సోదరులు హాజరవుతారని తెలిపారు. హన్వాడ, మహబూబ్నగర్, జడ్చర్ల, భూత్పూర్, కొత్తకోట, ఆత్మకూర్, గద్వాల, వనపర్తి, అచ్చంపేట, నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రాల నుంచి ధార్మిక సభకు వెళ్లేవారికి ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సాయంత్రం 5 గంటల నుంచి వాహనాలు బయలుదేరుతాయని, ఆసక్తిగల ముస్లిం సోదరులు సభకు రావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అంజుమనే ఖాద్రియ కాజ్మియ కోశాధికారి ఖాజా మైనద్దీన్, మహ్మద్ జాఫర్, మహ్మద్ మోసిన్ కాజ్మీ ఆవేజ్, నజీర్ కాజ్మి, సాదిక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

అడవి పంది దాడిలో వ్యక్తికి గాయాలు

నవతెలంగాణ - మహమ్మదాబాద్



అడవి పంది దాడిలో వ్యక్తికి గాయా లైన సంఘటన మండల పరిధిలోని గాది ర్యాల్ గ్రామంలో చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గాదిర్యాల్ గ్రామానికి చెందిన కొత్త వెంకటయ్య పొలం దగ్గర ఇల్లు కట్టుకొని నివాసం ఉంటుండగా శనివారం ఉదయం పొలం దగ్గర అడవి పంది అతడి పై తీవ్రంగా దాడి చేసింది. అరుపులు వేయడంతో అక్కడి నుండి అడవి పంది పారిపోయింది. గాయపడిన వెంకటయ్యను 108 వాహనంలో చికిత్స నిమిత్తం మహబూబ్‌నగర్ జిల్లా ఆస్పత్రికి తరలించారు

కేంద్ర ప్రభుత్వం చరిత్రను వక్రీకరించడం మానుకోవాలి

- పేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి ..
- గృహలక్ష్మి పథకం 3 లక్షల నుంచి 5 లక్షల పెంచాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ



నవతెలంగాణ-మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

పేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని గృహ గృహలక్ష్మి పథకం ద్వారా 5 లక్షలు రూపాయలు రేషన్ కార్డులు పింఛన్స్ ఇవ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. మహబూబ్ నగర్ జిల్లా సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణ తరగతులు శనివారం మహబూబ్ నగర్ పట్టణంలోని స్కౌట్ భవన కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం ప్రజల మధ్య కులాల పేరుతో మతాల పేరుతో మత చిచ్చు పెడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించకుండా బీజేపీ ప్రజల్ని మోసం చేస్తుందన్నారు. ఎన్నికలు సీట్లు మీద ఉన్న దాశ ఉద్యోగుల పైన ప్రజా సమస్యల పైన ఏమాత్రం లేదన్నారు రాష్ట్రాల హక్కులను కలరాస్తు రాజ్యాంగ హక్కులకు బంగం కల్గిస్తుందని అన్నారు విద్యారంగంలో పాఠ్యంసలను మారుస్తూ డార్విన్ సిద్ధాంతాన్ని తీసి వేయడం దారుణమన్నారు. వాస్తవాలు మాట్లాడిన వాళ్ళమీద దేశద్రోహం కేసులు పెడుతున్నారన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం పేదలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాయమాటలు పబ్బం గడుపుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో పేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు పింఛన్స్ చెతివృత్తి దారులకు లక్ష రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న గృహ లక్ష్మీ పథకానికి మూడు లక్షలు బదులుగా ఐదు లక్షలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై కార్యకర్తలు ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఎ రాములు, సీనియర్ నాయకులు ఆర్ రామిరెడ్డి ,కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లే గోపాల్, నల్లవెల్లి కురుమూర్తి ,వి. పద్మ .జిల్లా కమిటీ సభ్యులు కడియాల మోహన్. దిప్లానాయక్ ,రాజ్‌కుమార్ ,పి.జగన్ లక్ష్మయ్య తెలుగు సత్యయ్య ,హన్మంతు, ఆదివిష్ణు ,సత్యం, ప్రశాంత్, భారత్, రాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

- పభుత్వ పాఠశాలలో పాఠ్యపుస్తకాల పంపిణీ పూర్తి చేయాలి



- కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రించాలి : ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కే లక్ష్మణ్

నవతెలంగాణ -మహబూబ్‌నగర్

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కే లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక మహబూబ్ నగర్ జిల్లా ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభమైన నేపథ్యంలో కనీసం పాఠశాలలో మౌలిక సదుపాయాలు లేకపోవడం వలన విద్యార్థుల తీవ్ర ఇబ్బం దులకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వ విద్యను పేద వర్గాల విద్యార్థులును దూరం చేసేందుకు కుట్రలో భాగంగానే పాఠశాలల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం గానీ ప్రభుత్వ అధికారులు గానీ చొరవ చూపించట్లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సంఖ్య కనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు సహకాలంలో పాఠ్యపుస్తకాలు అందించాలన్నారు .ప్రతి విద్యార్థికీ. నాలుగు జతల దుస్తులు, నాణ్యమైన యునిఫామ్ అందించి ,ప్రతి పాఠశాలలో స్వచ్ఛ కార్మికులను నియమించాలని వారు డిమాండ్ చేశారు.జిల్లాలో ఖాళీగా ఉన్న ఎంఈఓ,టీచర్ పోస్టులు భర్తీ చేయాలి నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మంచినీటి సౌకర్య కల్పించి,మరుగుదొడ్లు మూత్ర శాలలో లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ఆరు బయట చెట్లకు ఎందుకు పోయే పరిస్థితి ప్రభుత్వ పాఠశాలలో నెలకొంటుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు మెరుగుపరుస్తామని చెబుతూనే కార్పొరేట్ ప్రవేట్ విద్యాసంస్థల్లో విచ్చల విడిగా పర్మిషన్లు ఇస్తూ ఫీజులు పెంచుకోమని రెడ్ కార్పొరేట్ పరిచే విద్యా ర్థులు తల్లిదండ్రుల దగ్గర నుంచి వేల లక్షల రూపాయలు ఫీజులు దండు కుంటుంటే ప్రభుత్వము మాత్రం అంటి అంటున్నట్టుగా వ్యవహ రిస్తుందన్నారు ప్రైవేట్ కార్పొరేట్ కబంధ హస్తంలో ప్రభుత్వ విద్యను బంధీ చేస్తూ ప్రభుత్వ విద్యను ధ్వంసం ధ్వంసం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థలకు ప్రభుత్వం ఓతమిస్తుందన్నని అన్నారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్ర చట్టం అమలు చేయకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు సంసిద్ధం అవుతాం అని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శేఖర్, జిల్లా నాయకులు షబ్బీర్, సురేష్, రవీందర్ ,నరేష్, మధు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండలంలోని గుమ్మకొండ గ్రామానికి చెందిన బైరపాగా పరశురాములు తాగుడకు బానిసై శుక్రవారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు హెడ్ కానిస్టేబుల్ ఖాదర్ శనివారం తెలిపారు. మృతుడికి ముగ్గురు సంతానం భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఘనంగా గిరిజన దినోత్సవం


మిడ్జిల్‌లో..

మిడ్జిల్ : గిరిజనుల సంక్షేమం కోసం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని తాండాల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ నిధులు కేటాయిస్తుందని జెడ్పీటీసీ శశిరేఖ బాలు ఎంపీపీ సుదర్శన్ అన్నారు. తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా గిరిజన దినోత్సవం సందర్భంగా మండలంలోని లింబ్యా తాండ, పెద్దగుండ్లతాండా , ఈదుల బాయి తండా, మీద తండాలలోని గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో గ్రామ భోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. .సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీశ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహి స్తుందని తెలిపారుగత ప్రభుత్వాలు తండాల్లో కనీసం తాగునీరు ఇవ్వలేని పరిస్తితి ఉండేది అని వీటన్నిటికీ కేసీఆర్ ప్రభుత్వం మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ మంచినీరు ఇవ్వడం జరిగిందని తెలిపారు. జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారంతో గిరిజనుల ఆత్మ గౌరవంకోసం నూతన గ్రామ పంచాయతీ భవనాలు మంజూరుచేశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సాయి లక్ష్మి, ఎంపీఓఅనురాధ, సర్పంచ్‌లు మేఘనకృష్ణ నాయక్, మంజుల భాస్కర్ నాయక్, భాస్కర్ నాయక్,ఉప సర్పంచ్ తిరుపతి నాయక్,టౌన్ అధ్యక్షులు జగన్ గౌడ్ సెల్ అధ్యక్షుడు లక్ష్మణ్ పవర్, నాయకులు కృష్ణనాయక్,శంకర్, భాస్కర్ నాయక్,బద్రు నాయక్, వస్య నాయక్,పాల్గొన్నారు.

రాజాపూర్ :రాజాపూర్ మండలంలోని ప్రతి


రాజాపూర్‌లో..

గిరిజన తండా గ్రామ పంచాయతీలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మహా భోగ్ బండార్ కార్యక్రమం మరియు గిరిజన దినోత్సవం ఘనంగా నిర్వహి ంచారు. ఈ ఉత్సవాల సందర్భంగా సింగమగుడ తండా మరియు బీబీనగర్ గ్రామపంచాయతీలో జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గారు ముఖ్యఅతిథిగా పాల్గొని సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ భోగ్ భండార్ కార్యక్రమంలో మరియు నూతన గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ జడ్చర్ల నియోజకవర్గంలోని దాదాపుగా 200 గ్రామపంచాయతీలలో ప్రతి తండాలో వాటర్ ట్యాంకులు నిర్మించామన్నారు. మన ప్రభుత్వానికి ముందు 70 ఏళ్లు పరిపాలించిన రెండు మూడు వాటర్ ట్యాంకులు మాత్రమే ఉండేవి అని తెలియజేశారు. మన ప్రభుత్వ హయాంలో తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో డీసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, జడ్పిటిసి మోహన్ నాయక్, సర్పంచ్ రవి నాయక్ ఉప సర్పంచ్ రామ్ లాల్ మండల నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు..

రాజాపూర్ : రాజాపూర్ మండలంలోని కొత్రతండా గ్రామపంచాయతీలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గిరిజన దినోత్సవ సందర్భంగా బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మహా భోగ్ బండార్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హన్యా నాయక్, ఉప సర్పంచ్ రాజు, వార్డ్ మెంబర్ చందర్, వార్డ్ మెంబర్, జ్యోతి హతిరాం నాయక్, పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్, డీలర్ లింగ్యానాయక్ యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: దేశంలోనే ఎక్కడ లేని విధంగా అనేక సమక్షమ పథకాలు వినూత్న కార్యక్రమాలతో గిరిజన జీవితంలో వెలుగులు నింపింది తెలంగాణ ప్రభుత్వమని ఎంపీపీ మాధవి రాజకుమారెడ్డి, జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది వేడుకలో భాగంగా శనివారం నిర్వహించిన తెలంగాణ గిరిజన దినోత్సవ


బాలానగర్‌లో..

కార్యక్రమంలో భాగంగా అన్న రెడ్డి పల్లి తండా, పెద్ద తాండ, గువ్వనికుంట తండా, మంగంపేట తండా,ఎల్కి చెరువు తండా ముందలి తాండలలొ గిరిజన దినోత్సవం ఘనంగా జరుప ుకున్నారు. సేవాలాల్ కు ప్రత్యేక పూజలు నిర్వహించి. గిరిజన సంప్రదాయం ప్రకారం పూజలు నిర్వహించారు. రాష్ట్రంలో 500 జనాభా ఉన్న తాండలను గుర్తించి ప్రత్యేక గ్రామ పంచా యతీలుగా గుర్తించి గిరిజనులకు రాజ్యాధి కారంలో కీలక భాగ్యస్వామ్యం చేసిన ఘనత సీఎం కేసీఆర్ దక్కింది అన్నారు. అనంతరం గ్రామపంచాయతీల భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. తాండ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న ఉత్తమ సేవలం దిస్తున్న పంచాయతీ కార్మికులకు, తాండ పెద్దలను సన్మానించారు. అనంతరం తండావాసులకు భోజ నాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా తాండాల సర్పంచులు, ఎంపీటీసీలు సెక్రట రీలు నాయకులు పాల్గొన్నారు.

బాలానగర్ : తెలంగాణ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా బాలానగర్ జడ్పీటీసీ జరుపోల కళ్యాణి శనివారం బాలానగర్ మండల పరిధిలోని మేడిగడ్డ తండా. ఈదమ గడ్డ తండాలలో గిరిజన ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి గిరిజనలతో సంప్రదించి శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్నారు .జడ్పీటీసీ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటుచేసిన పలు కార్యక్రమాల గురించి గిరిజనులకు తెలిపారు. అనంతరం సహస్ర భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం రాష్ట్ర గిరిజన నాయకులు లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎన్నో ప్రభుత్వ పథకాలను చేరవేయడం జరిగిందని ఆయన అన్నారు. గతంలో గిరిజన తండాలలో త్రాగటానికి నీరు దొరకకపోయేది నేడు కేసీఆర్ హయాంలో లక్ష్మారెడ్డి సహకారంతో అన్ని గిరిజన తండాలలో రక్షిత మంచినీటి సరఫరా పథకాలు ఏర్పాటు చేసి ఇంటింటికి తాగునీరు అందించేట ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని కొని యాడారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పం చులు గిరిజన గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


మహమ్మదాబాద్‌లో..


మహమ్మదాబాద్‌లో..


మిడ్జిల్‌లో..



నీట్ ప్రతిభ విద్యార్థికి సన్మానం

నవతెలంగాణ- ఆత్మకూర్

ఇటీవల జాతీయ వైద్య విధాన పరిషత్ ప్రవేశ పరీక్షలు నీట్ ఫలితాల్లో అమరచింత పట్టణ కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు కురుమన్న(చిన్న) కుమారుడు ఎస్. వినీత్ 419 మార్కులు సాధించారు .ఇట్టి విషయం పై డి.ఎస్.పి కిషన్ శనివారం వారి కుటుంబాలను సందర్శించి విద్యార్థి సన్మానించి అభినందించడం జరిగింది .పేద కుటుంబంలో పుట్టి ఎన్ని కష్టాలు ఓర్చి వైద్య విద్య ఆ ర్హత సాధించడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఇదే స్ఫూర్తి తో ముందుకు సాగాలని విద్యార్థికి సూచించారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ -తిమ్మాజిపేట

మండలంలోని గుమ్మకొండ గ్రామానికి చెందిన బైరపాగా పరశురాములు ఆత్మహత్యకు పాల్పడి చనిపోయారు. విషయం తెలుసుకున్న ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు వేణుగోపాల్ గౌడ్ గుమ్మకొండ గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారిని ఓదార్చారు. ఎమ్మెల్యే ఆదేశానుసారం కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సత్యం యాదవ్ బిఆర్ఎస్ నాయకులు కొత్త వెంకటేష్ కాళ్ల నవీన్ కుమార్ బంగారయ్య నరేందర్ గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఇబ్రహీం బెక్కరి శివ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య



అందించాలి

నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో ఉచితంగా విద్య అందించాలని శనివారం విద్యాశాఖ కార్యాలయంలో ఏడి నరహరికి వనపర్తి జిల్లా జర్నలిస్టులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు చరవాణిలో విద్యాశాఖ అధికారితో జర్నలిస్టులతో మాట్లాడారు విద్యాశాఖ అధికారి గోవిందరాజులు సోమవారం నాటికి ప్రైవేటు విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించే విధంగా అన్ని ప్రైవేటు పాఠశాలలకు ఉత్తర్వులు జారీ చేస్తామని జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా అధ్యక్షులు పోతుల రాము, టీయూడబ్ల్యూజే ఫెడరేషన్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు జ్ఞానేశ్వర్, మహబూబ్ బాషా,సుంకరి రమేష్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



తిరుమల కాలనీలో ఇంటింటి ప్రచారం

నవ తెలంగాణ వనపర్తి

ఇండ్ల స్థలాలకు పట్టాలిచ్చిన వారికి స్థలాలు చూపాలని ,పట్టాలు లేని నిరుపేదలకు ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇవ్వాలని,రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో శనివారం తిరుమల కాలనీలో ఇంటింటి ప్రచారం చేశారు. ఇంటి నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి 15 లక్షలు ఇవ్వాలని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా కన్వీనర్ పుట్ట ఆంజనేయులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.వనపర్తి పట్టణంతో పాటు వనపర్తి మండలంలోని గ్రామాలలో ఇంటి స్థలం లేని వారికి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, పట్టాలు గతంలో ఇచ్చిన వారికి స్థలాలు చూపాలని కోరారు. ఇల్లు లేని పేదలంతా వ్యక్తిగత దరకాస్తులతో జూన్ 23న శుక్రవారం ఉదయం 10 గంటలకు వనపర్తి అంబేద్కర్ చౌక్ కు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా కమిటీ సభ్యులు సాయిలీల, బీసన్న, గోపాలకృష్ణ నాయకులు రత్నమ్మ, జి.గణేశ్, బుచ్చమ్మ ఎం.రాజు, బాలమశన్న తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు వంశీకృష్ణ పరామర్శ

నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం రాయిచెడు గ్రామంలో శుక్రవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళలు చనిపోయిన విషయం తెలుసుకొని అచ్చంపేట ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకొని చనిపోయిన కుటుంబాలను పరామర్శించి ఓదార్చి కుటుంబాలకు అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ భరోసా నిచ్చారు.

ఐకమత్యంతోనే హక్కుల సాధన

- రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈడమోని మల్లేష్ యాదవ్

నవతెలంగాణ - తెలకపల్లి

ఐకమత్యంతోనే మన హక్కులను సాధించుకుందామని యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈడమోని మల్లేష్ యాదవ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని రా కొండ గ్రామంలో జిల్లా నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించి నూతన కార్యవర్గాన్ని అనుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 20 శాతం ఉన్న యాదవులకు అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో పదివేల కోట్ల రూపాయలు నియోజకవర్గానికి కేటాయించాలన్నారు.రాబోయే 2024 సాధారణ ఎన్నికల్లో 35 నుంచి 40 అసెంబ్లీ స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.జిల్లా అధ్యక్షులు కుందేళ్ళ శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శి గా కొట్టె తిరుపతయ్య రాకొండ గ్రామ అధ్యక్షులుగా రెడ్డమోని ఆంజనేయులు యాదవ్ మరియు గ్రామ ఉపాధ్యక్షులు గావేముల మల్లేష్ యాదవ్ గ్రామ ప్రధాన కార్యదర్శిగా కొట్టె యాదగిరి యాదవ్ కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లామండల యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

మంచినీళ్ల పండుగ ఏర్పాట్లపై కలెక్టర్ పరిశీలన



నవ తెలంగాణ- వనపర్తి

దశాబ్ది ఉత్సవాలలో భాగంగా "తెలంగాణ మంచినీళ్ల పండగ" వేడుకల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. శనివారం కొత్తకోట మండలం కానాయపల్లిలో ఏర్పాటు చేసిన "తెలంగాణ మంచినీళ్ల పండగ" వేడుకల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులకు ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, మిషన్ భగీరథ ఎస్. ఈ. జగన్ మోహన్, ఈ ఈ.మేఘారెడ్డి, కొత్తకోట ఎం.ఆర్.ఓ.బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కొత్తకోట మంచి నీళ్ల పండగ ఏర్పాట్లు ఘనంగా నిర్వహించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శనివారం కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామ సమపంలో పంపోస్ దగ్గర తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన "తెలంగాణ మంచినీళ్ల పండగ" వేడుకల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల నిర్వహణలో ఎలాంటి పొర పాట్లకు తావివ్వకుండా, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులకు ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, మిషన్ భగీరథ ఎస్.ఈ.జగన్ మోహన్, ఈ ఈ.మేఘారెడ్డి, కొత్తకోట ఎం.ఆర్.ఓ.బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నేడు వైభవంగా మంచినీళ్ల పండుగ

నవతెలంగాణ - వనపర్తి

రేపటి మంచినీళ్ళ పండగను వనపర్తి జిల్లాలో ఘనంగా నిర్వహించాలని, మిషన్ భగీరథ నీటి స్వచ్ఛత పై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 18న మంచినీళ్ల పండుగ నిర్వహించుకోవడం జరుగుతుందని ఈ వేడుకను ప్రజలకు మిషన్ భగీరథ తాగునీటి స్వచ్ఛతపై అవగాహన కల్పించేందుకు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. శనివారం మధ్యాహ్నం జూమ్ మీటింగ్ ద్వారా మిషన్ భగీరథ అధికారులు, పంచాయత్ సెక్రటరీలు, ఎంపీడీవోలు, తహసిల్దార్లతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఒకప్పుడు తాగునీటికి అనేక సమస్యలు ఉండేవని, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక తాగు నీటికి ప్రాధాన్యత ఇచ్చి మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడం జరుగుతుందన్నారు. తాగునీటి సమస్యలను అధిగమించి జిల్లాలో శుద్ధమైన తాగునీరు ఏ విధంగా అందిస్తున్నాము, నీటిని ఎలా శుద్ధి చేస్తున్నాము అనే అంశాలపై ప్రజలకు మంచినీళ్ల శుద్ధి కేంద్రాలను చూపించి అవగాహన కల్పించాలని తెలియజేశారు. మిషన్ భగీరథ నీటి స్వచ్ఛతపై ఎవరికైనా అపోహలు ఉంటే రేపటి అవగాహనతో ప్రజలకు స్పష్టత వచ్చే విధంగా చూడాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో మంచినీటి పండుగ చేసుకోవాలని వారికి నీరు ఏ విధంగా వస్తున్నది, నీటి ప్రాధాన్యత, వాటిని ఏ విధంగా కాపాడుకోవాలి అనే దానిపై అవగాహన కల్పించేందుకు మంచి నీటి శుద్ధి కేంద్రాల వద్దకు తీసుకురావాలని సూచించారు. అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, మిషన్ భగీరథ అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓ లు, పంచాయతీ సెక్రటరీ లు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా

- 40కోట్లు ఎక్కడ ఖర్చు పెట్టారో శ్వేతపత్రం విడుదల చేయండి
- డీసీసీ అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి సవాల్

నవ తెలంగాణ- కొత్తకోట

కొత్తకోట మున్సిపాలిటీ అభివృద్ధికి 40కోట్లు ఖర్చు పెట్టారో శ్వేతపత్రం విడుదల చేయాలని అందుకోసం బహిరంగ చర్చకు సిద్ధమా అని మహబూబ్ నగర్ కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి సవాల్ విసిరారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశంలో జి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే వెంకటేశ్వర్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని డిగ్రీ కాలేజ్ ఉర్దూ మీడియం 30 పడకల ఆసుపత్రి ఊసే లేదన్నారు. పట్టణ కేంద్రంలోని గర్ల్స్ హైస్కూల్లో 350 మంది స్టూడెంట్స్ వారికి సరైన వసతి లేక సరైన భవనం టాయిలెట్స్ లేక శిథిల వ్యవస్థకు చేరుకుంటే దాంట్లో పాటలు బోధిస్తున్న టీచర్లు బిక్కు బిక్కుమంటూ ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని పాఠాలు బోధిస్తున్నారని అన్నారు. అలాగే స్క్రీన్లు పెట్టి అభివృద్ధి పనులు చేశామంటూ ప్రకటనలు ఇవ్వడం సరికాదని ఎక్కడ అభివృద్ధి పనులు చేశారో చూపాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా అధికారం చేపడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకే బిజెపి పార్టీ నాయకులు దుష్ప్రచారం



చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఇటీవల బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ బీఆర్ఎస్ కాంగ్రెస్ రెండు ఒకటే అనడం పట్ల తీవ్రంగా ఖండించారు. అదేవిధంగా ఎమ్మెల్సీ కవితను లిక్కర్ స్కామ్ లో ఎందుకు అరెస్టు చేయలేదో చెప్పాలని ఫైర్ అయ్యారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పోటీ చేసి అధికారం చేపడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కొత్తకోట మున్సిపాలిటీ పలు కాలనీలో అనేక సమస్యలు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, నీటి సమస్యలు చాలా ఉన్నాయని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పి ప్రశాంత్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ చీర్ల నాగన్న సాగర్, జిల్లా కార్యదర్శి బోయెజ్,చంద్రశేఖర్ రెడ్డి, సలీం ఖాన్, మేస్త్రీ శ్రీనివాసులు, గుంత రమణ, డైరెక్టర్ రామ్ లాల్ నాయక్, సాయన్న గౌడ్, ముస్తఫా, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

సెక్యూరిటీ గార్డులపై దాడి చేసిన దుండగులను అరెస్టు చేయాలి

- తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసి) రాష్ట్ర కార్యదర్శి పి సురేష్
- పభుత్వ జనరల్ ఆసుపత్రి ఎదుట సెక్యూరిటీ సిబ్బంది ఆందోళన

నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి ప్రభుత్వ మాత శిశు ఆరోగ్య కేంద్రం లో గురువారం రాత్రి విధుల్లో ఉన్న ఆస్పత్రి సెక్యూరిటీ గార్డ్ ల పై మద్యం సేవించిన కొందరు దుండగులు అకారణంగా, విచక్షణా రహితంగా దాడి చేసిన దుండగులను తక్షణమే అరెస్టు చేయాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ డిమాండ్ చేశారు. శనివారం ప్రభుత్వ ఆసుపత్రి సెక్యూరిటీ సిబ్బందిపై స్టాఫ్ నర్స్ పై దుండగుల దాడిని ఖండిస్తూ తక్షణమే దుండగులను అరెస్టు చేసి



శిక్షించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఎదుట సెక్యూరిటీ సిబ్బంది శనివారం ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగాపై పి.సురేష్ మాట్లాడుతూ రేయిం బవల్లు నిద్రాహారాలు మరిచి ప్రభుత్వ ఆసుపత్రికి రక్షణ కవచాలుగా జీవితాలను పణంగా పెట్టి పేద ప్రజలకు సేవలందిస్తున్న సెక్యూరిటీ సిబ్బందిపై దాడులు జరగడం హేహమైన చర్య అని అన్నారు. పీకలదాక తాగి మధ్యరాత్రి ఆసుపత్రికి వచ్చి పేషెంట్లను ఇబ్బంది పెట్టడమే కాకుండా వారిస్తున్న సెక్యూరిటీ సిబ్బందైన అనిల్ రాజు, నరేందర్ లపై నానా బూతులు తిడుతూ గుండాల మాదిరిగా రాళ్లు కర్రలతో దాడి చేయడం దుండగుల పరాకాష్టకు నిదర్శనమని అన్నారు. అక్కడే ఉన్న స్టాఫ్ నర్స్ మహిళా అని చూడకుండా ఆమెపై కూడా జులుం ప్రదర్శించడం దారుణం అన్నారు. ఇలాంటి దాడులు జిల్లాలో ఆసుపత్రి సిబ్బందిపై కార్మికులపై రోజురోజుకు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి దాడులతో వైద్య సిబ్బంది ఎలా విధులు నిర్వహించాలని ప్రశ్నించారు. అత్యవసర సేవ వైద్యరంగంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కావడం సిగ్గుచేటు అన్నారు. కనుక దాడి చేసిన వారు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సెక్యూరిటీ కార్మికులు రాజేష్, కళ్యాణ్, శ్రీకాంత్, వెంకటయ్య ఆనంద్, అనిల్, నరేందర్, రవి, శాంతమ్మ, ప్రేమ కుమారి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద గిరిజనులకు గిరిజన బందు

- మీ సంతోషం కోసం నా ప్రాణాలనే అర్పిస్తా
- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు

నవ తెలంగాణ -అచ్చంపేట రూరల్



భవిష్యత్తులో గిరిజన బంధు కూడా నిరుపేద ప్రజలకు అందిస్తామనీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. శనివారం నాడు అచ్చంపేట పట్టణంలోనీ సంశు ఫంక్షన్ హాల్లో రాష్ట్ర అవతరణ దాశబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన గిరిజన దినోత్సవాలులకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఉద్యోగస్తులకు గిరిజనులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2014 తెలంగాణ రాష్ట్రం రాకముందు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ సాధించుకున్నాక మన సంస్కృతిక పండుగలు ప్రభుత్వం అధికారంగా చేసుకుంటున్నామని, గిరిజనులకు దళితులకు బడుగు బలహీన వర్గాలకు గౌరవం వచ్చిందని అన్నారు. లంబాడి గుడాలను, చెంచు గూడాలను మన రాష్ట్రం వచ్చాక స్వయ పరిపాలన అందిస్తున్నామనీ, గ్రామపంచాయతీలు చేసి అభివృద్ధి పనుల్లో ఘనత సాధిస్తున్నాం అని తెలిపారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ ద్వారా అవకాశాకు, ఉద్యోగస్తులలో లబ్ది పొందుతున్నారని తెలిపారు. రేపు కట్టబోయే లిఫ్ట్ ఇరిగేషన్ పనులు, ఉమా మహేశ్వరం మరియు మద్దిమడుగు రిజర్వాయర్లను ముఖ్యమంత్రి కెసిఆర్ చేతుల మీదుగా శంకుస్థాపన జరిపి, మీ పాదాలను నీళ్లతో తడుపుతాను అని హామీ ఇచ్చారు. అహర్నిశలు పనిచేస్తున్న అధికారులకు అండగా ఉంటూ పని చేస్తూ, పని చేపిస్తాను అని మీరు అందరూ సంతోషంగా ఉండడానికి నా ప్రాణాలైనా అర్పిస్తాను అని అన్నారు. ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం తీసుకొచ్చిన కల్యాణలక్ష్మి , రైతుబంధు, ఆసరా పింఛన్లు, మిషన్ భగీరథ, కెసిఆర్ కిట్లు, ఆర్థిక సహాయ సహకార పథకాలు, మౌలిక వసతులు, గిరి మార్కెటింగ్, వైద్య పోషకాహారాలను ప్రభుత్వం అందిస్తుంది అని వివరించారు. అంతక్కుముందు ఎమ్మెల్యే గువ్వల బాలరాజును చెంచు చిన్నారులు వారి నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. హాజరైన గిరిజనులు అందరికీ దగ్గర ఉండి స్వయంగా భోజనాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, గిరిజన ప్రజానీకం, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు

ప్రజాసేవే లక్ష్యం



ఆత్మకూరు : మండల పరిధిలోని తూంపల్లి గ్రామ పంచాయతీ గ్రామ సర్పంచ్ లక్ష్మీకాంత్ రెడ్డి గ్రామాభివృద్ధిలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీకి తుంపల్లి, మరియు వీరరాఘపురం రెండు గ్రామాల ప్రజలు నేను స్థానికంగా లేనప్పటికీ ఎంతో మెజార్టీతో గెలిపించారని తెలిపారు. అందుకు ప్రజలకు సేవ లక్ష్యమని వారికి నేను ఎప్పటికీ ఎల్లవేళల రుణపడి ఉంటానని పేర్కొన్నారు. నేను బ్రతికినంత కాలం ప్రజలకు సేవ చేస్తానని కావున ప్రజలందరూ కూడా సహకరించాలని ఆయన పేర్కొన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సేవలు వెల కట్టలేని ఒక పేర్కొన్నారు. తాను కాంగ్రెస్ పార్టీలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ సూచన ప్రకారం ప్రభుత్వ సూచనలు పాటిస్తూ గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ వార్డ్ మెంబర్లు పంచాయతీ కార్యదర్శి గ్రామ కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా గిరిజన దినోత్సవం




వెల్దండ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. శనివారం వెల్దండ మండల పరిధిలోని గుండాల, ఉబ్బల గట్టు తండా , నగరగడ్డ తండాలలో నూతన గ్రామపంచాయతీ కార్యాలయాల నిర్మాణానికి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. అలాగే చెదురుపల్లి గ్రామపంచాయతీ బోల్లిగుట్ట తండాలో రూ. 5 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ.. గిరిజన తండాల అభ్యున్నతి కోసం మహాత్మా గాంధీ కలలుగన్న స్వరాజ్యపాలనను నూతన గ్రామ పంచాయతీల ద్వారా ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజనులకు అందజేశారన్నారు. గిరిజన తండాల అభ్యున్నతి కోసం తండాలను జిపిలుగా మార్చడమే కాకుండా తండాల సంక్షేమ పాలన కోసం నూతన గ్రామపంచాయతీ భవనాలు మంజూరు చేయడం , అందాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలోని గిరిజనులకు 6 శాతం రిజర్వేషన్ నుండి 10 శాతం రిజర్వేషన్ల అమలుకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే తీర్మానం



చేసిందన్నారు. గిరిజనుల నీటి కష్టాలను తీర్చిన ఏకైక ముఖ్యమంత్రి మన కేసీఆర్ అని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కొనియాడారు. త్రాగునీటి కోసం చెలిమే నీటిపై ఆధారపడుతున్న గిరిజనులకు శుద్ధ నీరు అందిస్తూ వారి ఆరోగ్య రక్షణకు కారకుడు అవుతున్నాడని ఎమ్మెల్యే తెలిపారు. అభివృద్ధి కోసం లక్షల రూపాయలు వెచ్చించి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయ , వైస్ ఎంపీపీ శాంతి , జెడ్పిటిసి విజితా రెడ్డి , టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భూపతిరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు మైసయ్య, బుజ్జి సాజ్యా నాయక్ , దశరథ్ మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, రైతు సమితి అధ్యక్షులు భాస్కర్ రావు , నాయకులు జైపాల్ నాయక్ ,గోపాల్ నాయక్ , అలీ తదితరలు పాల్గొన్నారు.

వీపనగండ్ల : మండల పరిధిలోని నాగర్ల బండ తండా, కొర్లకుంట, వల్లభాపురం తండాలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రోజు ఘనంగా గిరిజన దినోత్సవం వేడుకలను నిర్వహించుకున్నారు ఆయా గ్రామాలలో సర్పంచులు రాణి రామచందర్, నారాయణ, అంజయ్య నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించి గ్రామంలో వీధు లకుండా గిరిజనులు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మండల స్పెషల్ అధికారులు జిల్లా సర్వే అధికారి బాలకృష్ణ, ఎంపీ ఓ, బద్రీనాథ్ నాయక్, సర్పంచులు అంజయ్య నాయక్, రాణీ రాంచందర్, నారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు గిరిజనుల సంక్షేమ కోసం, తండాల అభివృద్ధి



కోసం ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు గిరిజనులకు రిజర్వేషన్ పెంచడంతో ఉద్యోగ రంగాల్లో గణ నియమైనా మార్పు వచ్చిందన్నారు అనంతరం ఆయా గ్రామాలలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులను సర్పంచులను గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పూలమాల శాలువాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శ్రీకాంత్, రాజశేఖర్, రాముడు వార్డు మెంబర్లు గోపాల్, నారాయణ, రవి, సూర్య శంకరమ్మ ,పద్మ శంకరమ్మ , పికిలి పాల్గొన్నారు

ఆత్మకూరు :అమరచింత మండల పరిధిలోని చంద్రనాయక్ తండా లో శనివారం రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ద ఉత్సవాలలో గిరిజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనులు సాంప్రదాయ దుస్తులతో ఆటపాటలతో నృత్యం చేసుకుంటూ ప్రధాన వీధిలో గుండా ర్యాలీ నిర్వహించారు. రిజర్వేషన్లు 6శాతం నుంచి 10 శాతానికి పెంచడం, తండాలను గ్రామపంచాయతీలు ఏర్పాటు చేయడం వంటి అభివృద్ధి కార్యక్రమాల గురించి సంబ దిత అధికారులు తెలియజేశారు. ఇటి కార్యక్రమంలో సర్పంచ్ శిల్ప, మండల తహసీల్దార్ షేక్ చాంద్ పాషా, ఎంపీడీవో జ్యోతి, జెడ్పిటిసి సరోజ వెంకటయ్య, తాండవాసుల తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ గిరిజనోత్సవం

నవతెలంగాణ -కొత్తకోట

కొత్తకోట మండలంలోని విలియంకొండ తండాలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు వనపర్తి జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ గిరిజనోత్సవం ఘనంగా నిర్వహించారు.మొదట సంత్ సేవాలాల్ మహరాజ్ కి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కార్యక్రమం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, యంపిపి గుంత మౌనిక మల్లేష్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ లో గిరిజనులు ఆత్మగౌరవంతో జీవిస్తున్నారు అని అన్నారు. దేవరకద్ర నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహకారంతో, ఎమ్మెల్యే గారి కృషితో తండాలాకు ప్రత్యేక నిధులు వస్తున్నాయని అన్నారు. అక్కడ ఉన్న గిరిజనులే సర్పంచులుగా ఎన్నుకోబడి తండాలాకు ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేసుకుంటున్నారని సంతోషం వ్యక్తం చేశారు. పల్లెలకు,పట్టణాలకు దూరంగా ఉన్న గుడాలు,తాండలు గ్రామ పంచాయతీలుగా మరాయన్నారు. కొత్తకోట మండలంలోని తండాలకు బిటి రోడ్లు, గ్రామ పంచాయతీ భవనాలు,సిసి రోడ్లు ఇతర అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించి పూర్తి చేయిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి అధ్యక్షులు గిన్నె కొండారెడ్డి, గాడిల ప్రశాంత్,ఆకుల శ్రీనివాసులు,గుంత మల్లేష్,కటిక శ్రీను విలియంకొండ తండా సర్పంచ్,ఉప సర్పంచ్, ఎంపీడీఓ, ఎంపిడి.ఓ, పంచాయితీ సెక్రటరీ, తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.



ఇళ్ల స్థలాల పంపిణీ జీవోను పునరుద్ధరించాలి

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

నిరుపేదలందరికీ ఇండ్లు ఇళ్లస్థలాలు, డబల్ బెడ్ రూములు, ఇండ్ల స్థలం ఉన్నవారికి 3 లక్ష రూపాయలు ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రం లోని నిరుపేదలైన వారికి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఇండ్ల స్థలాలు న్నవారికి మూడు లక్షల రూపాయలు, వృద్ధాప్య పెన్షన్లు, ఒంటరి మహిళ పెన్ష న్లు, వంటి పలు ప్రజా సమస్యలపై ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకే కుటుంబంలో ఎక్కువమంది, చిన్నచిన్న ఇండ్లలో ఉంటున్నారని, పెళ్లయిన కుటుంబాలు ఎక్కడ ఉండాలో తెలియని పరిస్థితి ఉందని, అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు పంపిణీ, స్థలం ఉన్నవారికి మూడు లక్షల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా జీవోను పునరుద్ధరించాలని ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దశరథం, ప్రజా సంఘాలపోరాట వేదిక నాయకులు చంద్రయ్య, ఈశ్వరయ్య, బాలస్వామి, ఎల్లమ్మ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



జోరుగా కొనసాగుతున్న నూతన ప్రవేశాలు



నవ తెలంగాణ -ఊట్కూర్

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నూతన ప్రవేశాల పరంపర జోరుగా సాగుతుంది. మండల పరిధిలోని చిన్నపొర్ల ఉన్నత పాఠశాలలో నూతన ప్రవేశాలు జోరుగా సాగుతున్నాయి. మండల పరిధిలోని చిన్నపొర్ల, పెద్దపొర్ల, ఎడవెల్లి గ్రామాల నుంచి చిన్నపొర్లలోని జడ్పీహె చ్ఎస్ పాఠశాలకు నేటికీ 103 మంది విద్యార్థులు నూతన ప్రవేశాలు పొందారని ఉపా ధ్యా యుల బృందం శనివారం తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనా రాయణ మాట్లాడుతూ.. మనఊరు -మనబడి పథకం కింద ఎంపికై డిజిటల్ ద్వారా పాఠ్యాంశాల బోధన, అన్ని తరగతి గదిలో ఫ్యాన్లు ఏర్పాటు, మధ్యాహ్న భోజన డైనింగ్‌హాల్, విశాలమైన ఆటమైదానం, విద్యార్థులందరికీ బెంచీలు, ప్రయోగశాల ఏర్పాటు లాంటి రకాల సౌకర్యాలను కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన బోధన అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉపాధ్యాయ బృందం జగన్నాథరావు, నరసింహ, కృష్ణమ్మ, భాస్కర్, శ్రీకాంత్, విజయ్‌కుమార్, శ్రీధర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవ తెలంగాణ- అచ్చంపేట

కోర్టు కేసులకు తిరగలేక చెంచు దంపతులు ఆత్మహత్య చేసుకున్న సంఘటన నల్లమలలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం అమ్రాబాద్ మండలం మాచారంలో గత మూడు సంవత్సరాల క్రితం చెంచులు ఆ గ్రామంలో పోడుభూమిని సాగు చేసుకుంటుంటే అక్కడికి ఫారెస్ట్ అధికారులు వెళ్లి చెంచు మహిళలపై విచక్షణ రహితంగా దాడులు చేసి కొట్టిన సంగతి ప్రజలందరికీ తెలుసు. ఈ గొడవలో ఫారెస్ట్ అధికారులపై పెట్రోల్ పోసి తగలబెట్టడానికి ప్రయత్నం చేశారని ఐదు మంది చెంచులపై ఐపిసి 307 కింద కేసు నమోదు చేసి అరెస్టు చేసి జైలుకు పంపించారు. శనివారం బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి సతీష్ మాదిగ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. సంఘటన గురించి చెంచులను అడిగి తెలుసుకున్నారు. సందర్శించి నవారిలో మంగ్యనాయక్, బాలాజీ, అమ్రాబాద్ మం డల అధ్యక్షుడు గోలిరాజు, పదర మండల అధ్యక్షుడు మల్లేష్, జిల్లా నాయకులు రవి ముదిరాజ్, రాముయాదవ్ అనిల్, మహేష్‌యాదవ్, బీజేపీ నాయకులు, దేవేందర్, అఖిల్ వెంకటేష్ తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయులను నియమించాలి

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

మండలంలోని బ్రాహ్మణపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వెంటనే ఉపాధ్యాయులను నియమించాలని డివైఎఫ్ఐ మండల కార్యదర్శి హరీష్ నాయక్ డిమాండ్ చేశారు. శనివారం బ్రాహ్మణపల్లిలోని ప్రభుత్వ పాఠశాలను డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్చినెలలో ఇక్కడ విధులు నిర్వహిస్తున్నటు వంటి ఉపాధ్యాయుడు మృతిచెందారని, ఆనాటి నుంచి పాఠశాలలో ఒక్క ఉపాధ్యాయుడు లేనందున పాఠశాలకు తాళం వేసి ఉంచుతున్నారన్నారు. ఈ పాఠశాలలో దాదాపు 50 మంది నిరుపేద విద్యార్థులు విద్యనభ్యసిస్తుండగా పాఠశాలకు తాళం వేసి ఉంచడంతో నిరుపేద తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రైవేట్ పాఠశాలలో చదివించే ఆర్థిక స్థోమత లేక పిల్లలను ఇంటి వద్ద ఉంచడమో, పొలం పనులకు తీసుకెళ్తున్నారన్నారు. పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకమయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు, అధికారు లు ఇప్పటికైనా స్పం దించి బ్రాహ్మణపల్లి గ్రామానికి ఉపాధ్యాయుడి నియామించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పద్మశాలిలకు లక్షా ఆర్థిక సాయమందించాలి

నవ తెలంగాణ- అచ్చంపేట రూరల్

రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేయాలనే నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కోట కిషోర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పద్మశాలీ చేనేతలకు ఈ పథకం వర్తింపజేయాలని కోరారు. బీసీలలో అధిక జనాభా ఉన్న పద్మశాలీలను ఓటు బ్యాంకుగానే చూడకుండా సంక్షేమ పథకాలు కూడా అమలయ్యేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి



నవ తెలంగాణ- తాడూర్

ఉపాధి కూలీల పెండింగ్ బిల్లులు చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పర్వతాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని ఐతోళ్లలో ఉపాధి పనులు చేవడుతన్న కూలీలతో మాట్లాడారు.. పదివారాల నుంచి ఉపాధికూలి పనిచేస్తున్న కూలి డబ్బు లు రాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి వెంటనే డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పని ప్రదేశంలో కూలీలకు మంచినీళ్లు ఇవ్వడం లేదని, వారికి వెంటనే నీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి కూలికి రోజు కూలి 600 చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సంవత్సరంలో రెం డు వందల రోజులు పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటికాశన్న, బంగారయ్య, గోవిందు, కృష్ణయ్య, ఎల్లస్వామి, కవిత పాల్గొన్నారు.

కుల, ఆదాయం ధ్రువపత్రాలు వెంటనే ఇవ్వాలి

నవ తెలంగాణ- ఊట్కూర్

బీసీ సంక్షేమం ఆర్థిక సాయం కోసం విద్యార్థులు చదువుల నిమిత్తం కుల ఆదాయం ధ్రువ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే ఇవ్వాలని కోరుతూ శనివారం సిఐటియు మండల కన్వీనర్ నారాయణ ఆధ్వర్యంలో తాసిల్దార్ తిరుపతయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాసిల్దార్ సానుకూలంగా స్పందించి సోమవారం వరకు దరఖాస్తు చేసుకున్న వారికి ఆదాయం కుల ధృవపత్రాలు అందిస్తామని చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు శంకర్, అంబేద్కర్ సంఘం నిల్గుర్తి గ్రామ అధ్యక్షుడు పాండు, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ అండ

నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

అనుకోకుండా జరిగే ప్రమాదాలకు అనారోగ్యంతో బాధపడే వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో అండగా ఉంటుందని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం మండలం లోని సాతాపూర్ గ్రామానికి చెందిన కోళ్ల కన్నయ్య రూ. 23వేల రూపాయల చెక్కు ను ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అందజేశారు. ఆపదలో ఉన్న మాకు సీఎం రిలీ ఫండు చె క్కును అందజేసినందుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మండల అధ్యక్షుడు గణేష్‌రావు, మండల యువ నాయకులు గుజ్జుల పరమేష్ ఉన్నారు.

గుండాలలో వనమహోత్సవం..

వెల్దండ: గుండా అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో శనివారం వనమహో త్సవం ఘనంగా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం పిలుపు మేరకు ముఖ్య కార్యకర్తల సమా వేశం ఏర్పాటుచేసి ఇంటివద్ద నుంచి తెచ్చుకున్న వనభోజనాలు చేశారు. ఈ సందర్భంగా జా తీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి మాట్లాడుతూ.. పార్టీ ప్రతిష్టకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను తరిమికొట్టాలని సూచించారు. బీఆర్ఎస్ కుటుంబ పాలన కొనసాగిస్తుందన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు ఆచారిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ శేఖర్ రెడ్డి, నాయకులు జంగయ్య యాదవ్, బాలస్వామి, పరమేష్, ఎంపీటీసీ చక్రవర్తి, రామస్వామి, కృష్ణ, అభిలాష్ రెడ్డి, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ స్టేషన్ల గుర్తింపు ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

- కలెక్టర్ పి ఉదయ్ కుమార్

నవ తెలంగాణ -కందనూలు

వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ల గుర్తింపు ప్రక్రియ సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ ఆదేశించారు. శనివారం ఉదయం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశంలో ఎస్పీ కే. మనోహర్ తో కలిసి సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌ల గుర్తింపుపై స్టేషన్ హౌజ్ అఫిసర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ నాగర్ కర్నూల్ జిల్లాలో దాదాపు 760 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, వీటిలో సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌లు ఏమున్నాయో కారణాలతో సహా వివరిస్తూ నివేదిక ఇవ్వాలని స్టేషన్ హౌజ్ ఆఫీసర్‌లను ఆదేశించారు. 2018 అసెంబ్లీ ఎన్నికలను ప్రామాణికంగా చేసుకోవాలని సూచించారు. గొడవలు జరిగిన పోలింగ్ స్టేషన్, క్రిమినల్ కేసులు ఎక్కువగా నమోదైన పోలింగ్ స్టేషన్, రెండు పొలిటికల్ పార్టీల మధ్య హెరాహోరీగ పోటీ ఉన్న ప్రాంతం, కుల, మత విభేదాలు ఎక్కువగా ఉన్న పోలింగ్ స్టేషన్, 80 శాతం కన్నా అధికంగా పోల్ అయినవి లేదా 70 శాతం ఓట్లు ఒకే అభ్యర్థికి పోల్ అయి వుంటే అలాంటి పోలింగ్ స్టేషను సంఖ్య అది ఏ నియోజకవర్గంలో వస్తుంది అనే పూర్తి వివరాలు తయారు చేసి ఇవ్వాలని తెలియజేశారు. లైసెన్స్ పొందిన మారణాయుధాలు ఎవరి దగ్గర ఉన్నాయో గుర్తించి తిరిగి జమ చేసుకోవాలని సూచించారు. ఎస్పీ కే. మనోహర్ మాట్లాడుతూ.. 2018 ఎన్నికల రోజున ఏదైనా పోలింగ్ స్టేషన్ లో గొడవలు జరిగి ఉంటే అట్టి పోలింగ్ స్టేషన్ను సైతం సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ గ గుర్తించాలన్నారు. ఒకవేళ రాబోయే ఎన్నికల్లో గొడవలు జరిగే ప్రమాదం ఉంది లేదా ఓటర్లను ప్రభావితం చేసే అవకాశం ఉందని ఎస్‌హెచ్‌వోలు భావిస్తే పూర్తి వివరాలతో కూడిన నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. డీఎస్పీ మోహన్‌కుమార్, కల్వకుర్తి డీఎస్పీ గిరిబాబు, ఎన్నికల సెక్షన్ సూపరిండెంట్ జాకీర్ అలి పాల్గొన్నారు.



నిరుపేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి



నవతెలంగాణ -కొల్లాపూర్

నిరుపేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఇండ్ల స్థలాల పంపిణీ జీవనం పునరుద్ధరించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి శివ వర్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో ప్రజా సమస్యలపై ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకే కుటుంబంలో ఎక్కువమంది చిన్నచిన్న ఇండ్లలో ఉంటున్నారని పెళ్లయిన కుటుంబాలు ఎక్కడ ఉండాలో తెలియని పరిస్థితి ఉన్నదని అన్నారు నియోజకవర్గ కేంద్రాలలో కొన్ని గ్రామాల్లో డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించిన పంపిణీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ఇండ్ల స్థలాల పంపిణీ జీవోను రద్దు చేసిందని దానిని వెంటనే పునరు ద్ధరిం చాలని విజ్ఞప్తి చేశారు. మండలంలో ప్రభుత్వం కొన్నిగ్రామాల్లో ఇండ్ల పట్టాలిచ్చి మళ్లీ తీసుకుం టున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రూ.5 లక్షలివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల పోరాట వేదిక నాయకులు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎం భాస్కర్‌నాయక్, కేవీపీఎస్ మండల నాయకులు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గిరిజన తండాల అభివృద్ధి

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

మహారాష్ట్రలోని వాసి సెక్టార్ 16లోని విష్ణు దాస్ భవే ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన గిరిజన ఆత్మీయ సమ్మేళనంలో నారాయణపేట ఎమ్మెల్యే భారత రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షులు ఎస్. రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ముంబై, పుణె, బెంగళూరు, సూరత్ వంటి మహానగరాల్లో స్థిరపడి వివిధ రంగాల్లో రాణిస్తున్న తెలంగాణ రాష్ట్రంలోని పేట జిల్లాకు చెందిన వాసులు మహారాష్ట్ర కర్ణాటకలో బీఆర్ఎస్ ప్రభుత్వం బలోపేతం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. శనివారం ముంబైలో ఆదివారం పూణేలో రానున్న రోజులలో బెంగళూరు సూరత్ వంటి ప్రాంతాలలో ఆత్మీయ సమ్మేళనము నిర్వహిస్తా మని ఎమ్మెల్యే అన్నారు. తెలంగాణ దశాబ్ద ఉత్సవాల్లో భాగంగా గిరిజన దినోత్సవాన్ని ముంబైలో నిర్వహించడం చాలా సంతోషకరమని అన్నారు. అంతకుముందు చత్రపతి శివాజీ చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు గిరిజనులు పాల్గొన్నారు.



కుల, ఆదాయం ధ్రువపత్రాల జారీలో ఆలస్యం

- తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన

నవతెలంగాణ -బిజినేపల్లి



తెలంగాణ ప్రభుత్వం బీసీలకు లక్ష రూపాయల రుణం ప్రకటించడంతో మండలంలోని ఆయా గ్రామాల్లోని బీసీలు గంపడంత ఆశతో ఆన్లైన్లో తమ పేర్ల ను నమోదు చేసుకొని లక్ష రూపాయలు రుణం పొందేందుకు ఆశతో కార్యా లయాల చుట్టూ తిరుగుతూ విసిగి వేసారి పోతున్నారు. లక్ష రూపాయల రుణం పొందాలంటే కుల, ఆదాయం ధ్రువపత్రాలను సమ ర్పించాల్సి రావడంతో దాదా పు ఒక సర్టిఫికెట్‌కు ఎనిమిది వందల నుంచి వెయ్యి రూపాయలు ఖర్చు చేసి మరి ఆన్లైన్లో నమోదు చేసుకుంటే సర్వర్లు బిజీరావడంతో పాటు తాసిల్దార్ కార్యాలయంలో వేలకు వేలు అప్లికేషన్లు రావడంతో కార్యాలయ సిబ్బంది వాటిని సరిగా పట్టించుకోకపోవడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. రుణం పొందేందుకు ఈ నెల 20 కటాఫ్ డేటు పెట్టడంతో ఓవైపు సర్టిఫికెట్లు రాకపోవడంతో ఆందోళన చెందిన లబ్దిదారులు శనివారం తాసిల్దార్ కార్యాలయాన్ని ము ట్టడిచ్చి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సకాలంలో కులఆదాయ ధ్రువపత్రాలను జారీ చేసేవిధంగా చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు.

19 న రాహుల్ గాంధీ జన్మదినం

నవతెలంగాణ నరం- పేట టౌన్

రాహుల్ గాంధీ 53 వ జన్మదిన వేడుకలు సుభాష్ రోడ్ లోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయం నుంచి ఉదయం పదిగంటలకు ర్యాలీతో బయలు దేరి నర్సిరెడ్డి చౌరస్త వరకు చేరు కొని అక్కడ జేన్మదిన వేడుకలు నిర్వహిం చడం జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు సురేంద్ర శెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

డీవీ కృష్ణ ప్రథమ వర్ధంతిని జయప్రదం చేద్దాం



నవతెలంగాణ నరం- పేట టౌన్

జూన్ 26న నిర్వహించే కామ్రేడ్ డీవీ కృష్ణ ప్రథమ వర్ధంతిని జయప్రదం చేయాలని సిపిఐ (ఎంఎల్) జిల్లా కార్యదర్శి బి.రాము పిలుపునిచ్చారు. ప్రథమ వర్ధంతికి సంబంధించిన వాల్ పోస్టర్ శనివారం జిల్లా కేంద్రంలోని ప్రజాపంథా పార్టీ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టీవీ కృష్ణ 1969లో కార్మిక శాఖలో పనిచేసి రాజీనామా చేశారని అన్నారు. అనంతరం నిజాంబాద్ కరీంనగర్ జిల్లాలో కార్మికుల పక్షాన పోరాటం చేశారని ఆయ న చేసిన సేవలను కొనియాడారు. రాజకీయ జీవితంలో నిస్వార్థంగా, నిక్కచ్చిగా పనిచేశారని అన్నారు. డివి కృష్ణ మరణం కార్మికులకు, పార్టీకి తీరనిలోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథా పార్టీ డివిజన్ నాయకులు కాశీనాథ్, మండల కార్యదర్శి నర్సింహులు, పట్టణ కార్యదర్శి నారాయణ పాల్గొన్నారు.

గౌడ సంఘం కన్వీనర్ రమేష్ గౌడ్ కన్నుమూత

నారాయణపేట పట్టణవాసి, రాష్ట్ర గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ హైదరాబాద్లో తన నివాసంలో శనివారం గుండెపోటుతో కన్నుమూశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌తో సన్నిహిత సంబంధాలు ఉండేవి. మహ బూబ్ నగర్ రెండుసార్లు టీడీపీ అధ్యక్షుడిగా గౌడ సంఘంలో కీలక నేతగా వ్యవహరించారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఒక వెలుగు వెలిగిన నాయకుడు రమేష్ గౌడ్ మృతిచెందడంపై పేట వాసులు జీర్ణించుకోలేకపోతున్నారు. దామర గిద్ద మండలం కందెన్‌పల్లి గ్రామ ఉపసర్పంచ్ రాములుయాదవ్ ఆయన మృతికి సంతాపం తెలుపుతూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో గిరిజనుల అభివృద్ధి

నవతెలంగాణ - తిమ్మాజిపేట

ప్రభుత్వం తీసుకున్ననిర్ణయంతో తాండాలుగ్రామపంచాయతీలో ఆవిర్భవించి గిరిజనులకు సుపరిపాలన మరింత దగ్గరగా అయిందని ఎంపీఓ బ్రహ్మాచారి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భం గా మండలంలో చంద్రయన్‌పల్లి తండాలో గ్రామ సర్పంచ్ రవికుమార్ అధ్య క్షతన గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభు త్వం రావడంతో ఇప్పుడు పుల్లగిరి వెళ్లాల్సిన అవసరం లేకుండానే మ నకం టూ గ్రామపంచాయతీ ఏర్పాటు చేయడంతో ఆ కష్టాలు తప్పి మన ఊరిలో నే గ్రామ పంచాయతీ ఏర్పాటై దీంతోపాటు కాంపోస్టు షెడ్డు వైకుంఠధా మం, పల్లె ప్రకృతి వనము, నర్సరీ, గిరి వికాసము నుండి బోరు బావులు జా తి కార్యదర్శి ఏఎన్ఎం రావడం జరిగింది ప్రతితాండా కూడా ఇప్పుడు ఎంతో ఆనందంతో ఉందని పేర్కొన్నారు. అనంతరం ఎంపీఓ బ్రహ్మాచారి మాట్లాడు తూ గిరిజనుల కొరకు హైదరాబాదులో బంజారా భవన్ ఆదివాసి భవన్ ఏర్పాటు చేయడం జరిగినదన్నా రు. గిరిజనులకు పరిపాలన మరింత దగ్గర గా చేసినదని పేర్కొన్నారు. అనంతరం సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాధిక వార్డ్, ఆశ, అంగన్వాడీ టీచర్స్ ఏఎన్ఎం, గ్రామస్తులు పాల్గొన్నారు.

తెలకపల్లి: తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుతో గిరిజనులు ఎంతో అభివృద్ధి చెందుతున్నారని సర్పంచ్ నీలమ్మ బధ్యానాయక్ అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గిరి జన దినోత్సవం సందర్భంగా తెలకపల్లి మండల పరిధిలోని బోడబండ తండా గ్రామ పంచాయతీలో ప్రత్యేక గిరిజన గ్రామసభ గ్రామ సర్పంచ్ నీలమ్మ బద్య నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసభలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ముందు ఆవిర్భావం తర్వాత గిరిజన అభివృద్ధికోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు చేసిన అభివృద్ధికి సంబంధించిన అంశాలను చర్చించారు. గిరిజనుల అభివృద్ధి కొరకై ప్రత్యేకంగా 6 నుంచి 10 శాతానికి పెంచిన గిరిజన రిజర్వేషన్, గిరిజన సాంస్కృతిక కార్యక్రమాల పై చేస్తున్న ఖర్చులు, గిరిజన అభివృద్ధికై ప్రత్యేకంగా చేస్తున్న సామాజిక కార్యక్రమాలు సంతుసేవాలాల్ జయంతి, సమ్మక్క సారక్క జాతర నిర్వహణ అత్యంత వెనుకబడిన జాతుల అభివృద్ధికై చేస్తున్న కార్యక్రమాలు వంటి వాటితో పాటు బో డబండ తండా గ్రామ అభివృద్ధికి జరిగిన అన్ని కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీలమ్మ బధ్యానాయక తో పాటు ఉప సర్పంచ్ లాలూ నాయక్, మండల ప్రత్యేక అధికారి ఏసీఎస్‌వో స్వామి, ఎంపీ డీవోజే భాస్కర్, ఎంపీవో కే వెంకట్, ఏపీఎం నిరంజన్ పంచాయతీ కార్యదర్శి. సి సుకునయ్య, ఏఎ న్ఎంలు మంత్రి భాయ్‌విజయలక్ష్మి గ్రామ సంఘం అధ్యక్షు రాలు సత్రి, బామిని, మహిళలు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



క్రమశిక్షణ, సమయపాలన కలిగి ఉండాలి

- అదనపు ఎస్పీ నాగేంద్రుడు



నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు పోలీస్‌హెడ్ క్వార్టర్స్‌లోని పరేడ్‌గ్రౌండ్లో శనివారం అర్మడు రిజర్వ్ పోలీసులు, నారాయణపేట సర్కిల్ స్టాప్, జిల్లాలోని పోలీసులకు సర్కిల్ ఆఫీస్‌లో వీక్లీ పరేడ్ నిర్వహించారు. జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌కు అదనపు ఎస్పీ నాగేంద్రుడు హాజరై ఆర్ఐ డేవిడ్ విజయకుమార్ ఆధ్వర్యంలో సిబ్బందిచేసిన పరేడ్‌ఫుట్ డ్రిల్ ప్రదర్శనను పరిశీలించారు. పరేడ్ పై ప్రతి ఒక్కరూ పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరి యూనిఫామ్ నీట్ టర్న్ అవుట్ కలిగి ఉండాలని సిబంది టర్నౌట్ కలిగి ఉండాలన్నారు. పోలీసులు విధులు నిర్వర్తించే సమయంలో క్రమశిక్షణ, సమయపాలన కలిగి ఉండాలని సూచించారు. ఈ సంద ర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. వీక్లీ పరేడ్ నిర్వహించడంతో శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంటారన్నారు. పోలీసులు ఉపయోగించే ఆయుధాల గురించి పూర్తి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. శాంతి భద్రతలు పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ సంసిద్ధంగా ఉండాలన్నారు. ఈ కా ర్యక్ర మంలో డీఎస్పీకే.సత్యనారాయణ, ఆర్ఐలు డేవిడ్ విజయ కుమార్, కృష్ణ య్య ఎస్ఐ చంద్ర శేఖర్, ఆర్ఎస్ఐలు ఇందిర పాల్గొన్నారు.

కళాశాలను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ -నారాయణపేట టౌన్

వచ్చే అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ మరియు కౌం టింగ్ లకై అదనపు కలెక్టర్ మయంక్ మిత్తల్‌తో కలెక్టర్ కోయ శ్రీహర్ష శనివారం ఉదయం కళాశాలలను పరిశీలించారు.జిల్లాలో నారాయణపేట నియోజకవర్గలకు కలిపి ఒకే దగ్గర పం పిణీ చేయాలని అనువైన ప్రదేశాలన్ను జిల్లా కేంద్రంలోని చిట్టం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాల, శ్రీ దత్త బృందావన్ ఇనిస్ట్యూట్ ఆఫ్‌టీచర్ ఎడ్యుకేషన్ కళాశాలను కలెక్టర్ పరిశీలించా రు. భవనలను పరిశీలించి ఈవీఎంలను బద్రపరుచుటకు గదులను ఏర్పాటు చేసుకోవా లన్నా రు. ఆర్డీవోరావ్‌చందర్, ఏవోనర్సింగరావు, తాసిల్దార్ దానయ్య, సాయినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఎల్‌వో పెండింగ్ డబ్బులు చెల్లించాలి

నవ తెలంగాణ- కొల్లాపూర్

అంగన్వాడీ బీఎల్‌వో పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపా ధ్యక్షుడు డి.ఈశ్వర్ ఆర్డీవో హనుమాన్‌నాయక్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భం గా ఈశ్వర్ మాట్లాడుతూ.. గతమూడు సంవత్సరాల నుంచి అంగన్వాడీలు గ్రామాల్లో ప్రతి ఇల్లు తిరుగుతూ బీఎలవో సర్వే చేశారు. నేటికీ మూడు సంవత్సరాలవుతున్న బీఎల్‌వో సర్వే డబ్బులు ఇవ్వకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాల అంగన్వాడీలకు ప్రభుత్వం తక్షణమే బీఎల్‌వో పెండింగ్ డబ్బులు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు చెన్నమ్మ, సువర్ణ, డి లక్ష్మి, శ్యామల, ఏడు మండలాల అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

- ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి



నవతెలంగాణ - తిమ్మాజిపేట

వైద్యులు ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండాలని ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి వైద్య సిబ్బందికి ఆదేశించారు. శనివారం మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జనఆరోగ్య సమితి నెలవారి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీపీ రంగనాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధి ఆసుపత్రికి వచ్చే ప్రజలకు కూర్చోవడానికి బెంచీలు కుర్చీలు ఏర్పాటుకు తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీకి న్యూట్రిషన్ కిట్టు అందజేశారు. అలాగే ఆస్పత్రిలో ప్రసవించిన తల్లికి కెసిఆర్ కిట్టును అందజేశారు.

ఉత్తమ స్టాఫ్ నర్స్ అవార్డు గ్రహీతకు సన్మానం

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న స్టాఫ్ నర్స్ రోజ్లిన్ అత్యుత్తమంగా 87 ప్రసవాలు చేసినందుకు గాను 14న తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రంలో ఉన్న మెడికల్ కళాశాలలో కలెక్టర్ ఉదయ్‌కుమార్ చేతుల మీదుగా ఉత్తమ స్టాఫ్ నర్స్ అవార్డు అందుకున్నారు. దీంతో శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా సన్మానించారు. సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్, వైద్య అధికారి స్వప్న డాక్టర్ మాధురి, సూపర్వైజర్లు గౌస్, సీనియర్ అసిస్టెంట్ అవనిజ తదితరులు ఉన్నారు.

అంబేద్కర్ ఓపెన్ డిగ్రీలో అడ్మిషన్లు ప్రారంభం

నవ తెలంగాణ- కందనూలు

అంబేద్కర్‌ఓపెన్ డిగ్రీ లెర్నర్ సపోర్ట్ సెంటర్(స్టడీసెంటర్)లో 2023-24 విద్యా సంవ త్సరానికి గాను డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ సమన్వయకర్త వర్కాల శ్రీనివాస్ తెలిపారు. విద్యార్థులు ఇంటర్ లేదా ఓపెన్ ఇంటర్ లేదా ఏదైనా రెండు సంవత్సరాలు డిప్లమా కోర్సుపూర్తి చేసిన వారు లేదా ఐటీఐ, పాలిటెక్నిక్ కోర్సు పూర్తిచేసిన వారు అంబేద్కర్ సార్వత్రిక డిగ్రీలో ఆన్లైన్లో అడ్మిషన్ పొందవచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని జూలై 31 వరకు అడ్మిషన్ పొందాలని మరిన్ని వివరాలకు నెల్లికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 7382929779 నెంబర్లో సంప్రదించవచ్చని తెలిపారు.

ఘనంగా తెలంగాణ గిరిజనోత్సవం

నవతెలంగాణ-గట్టు



మండలంలోని వాయిల్ కుంట తండాలో తెలంగాణ గిరిజనోత్సవం వేడుకలో ఘ నంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కలెక్టర్ వల్లూరి క్రాంతి పాల్గొన్నారు. కలెక్టర్‌ని గ్రామ సర్పంచ్ కృష్ణవేణి నాయక్, ఎంపీపీ విజయ్ కుమార్ తండా వాసులతో కలిసి బతుకమ్మలతో ఘనంగా స్వాగతం పలికారు. ఆ తరువాత గిరిజనోత్సవం సభ ఏర్పాటు చేశారు. కలెక్టర్ గిరిజన సంప్ర దాయ దుస్తులు ధరించి సభ స్థలంలో తండా వాసులతో కలిసి నృత్యం చేశారు. ఆ తరువాత బతుకమ్మని ఎత్తుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గిరిజనులకు ప్రభుత్వం అన్నివిధాలా బాధ్యతగా భరోసా కల్పి స్తుందన్నారు. విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ అవకాశాల్లో రిజర్వేషన్ల పెంపు, గురుకులాలు, గృహవినియోగానికి ఉచిత కరెంట్‌తో గిరిజనుల కుటుంబాల్లో వెలుగులు నింపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కృష్ణ వేణినాయక్, ఎంపీటీసీ ఆనంద్ గౌడ, డీపీవో వెంకటరెడ్డి, గిరిజన శాఖ అధికారి పవన్, ఎంపీవో మహేష్, ఉపసర్పంచ్, మాజీ సర్పంచ్ ఆలేన రసన్న గౌడ్, మెస్త్రి తిమ్మప్ప, అంగడి బస్వరాజు పాల్గొన్నారు.